వారు తెమ్మంటారు... వీరు లేదంటారు...

సర్టిఫికెట్లకు అభ్యర్థుల పాట్లు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: కొత్తగా ప్రభుత్వ ఉద్యోగుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారయింది. ఇటీవల కొన్ని డిపార్ట్మెంట్లలో ప్రభుత్వ ఉద్యోగాలకు బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. అభ్యర్థులు నేటివిటీ సర్టిఫికెట్ తప్పనిసరిగా పొందుపరచాలని ఇందులో పేర్కొన్నారు. దీనికోసం సచివాలయంకు వెళ్తే నివాస, నేటివిటీ సర్టిఫికెట్‌లు ఇవ్వటం లేదని, చదువుకున్న సర్టిఫికెట్ల ఆధారంగా నేటివిటీ నిర్ధారిస్తారని చెబుతున్నారు. మెడికల్ అండ్ హెల్త్, (విభిన్న ప్రతిభావంతులు) దివ్యాంగుల సంక్షేమ శాఖ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించింది. ఇందులో నాలుగవ తరగతి నుంచి పదో తరగతి వరకు చదివిన అభ్యర్థులకు స్థానికులత వర్తిస్తుంది అని పేర్కొన్నారు. అయితే దివ్యాంగులకు మాత్రం తల్లిదండ్రుల నేటివిటీ సర్టిఫికెట్ తెమ్మని నిబంధన విధించారు. నేటివిటీ, రెసిడెన్సీ సర్టిఫికెట్ ఇచ్చే విధానం లేదని సచివాలయం ఉద్యోగులు, వీఆర్వోలు వెల్లడిస్తున్నారు. దీనికి ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకుంటే ఎమ్మార్వో పరిశీలించి రాతపూర్వకంగా మాత్రమే ఇవ్వడం జరుగుతుందని వీరు తెలియజేస్తున్నారు. దీనికి అనేక సర్టిఫికెట్లు పొందుపరచాల్సి ఉంటుంది. అది కూడా నేటివిటీ కింద ఇవ్వటం లేదు. నివాస ధృవపత్రం మాదిరి రాతపూర్వకంగా ఇస్తున్నారు. రెసిడెన్షియల్ సర్టిఫికెట్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని చెబుతున్నారు. గతంలో జారీ చేసిన పాత నివాస ధృవపత్రాలను కూడా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు అంగీకరించడం లేదు. ఆధార్, తల్లిదండ్రుల విద్యార్హత సర్టిఫికెట్లు కూడా పరిగణలోకి తీసుకోక పోవడంతో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

అగనంపూడి ప్రభుత్వాసుపత్రి

అంతా అవినీతిమయం

త్రాగే నీరు దగ్గర నుంచి తిరిగే ఫ్యాన్ వరకు అంతా డబ్బుమయం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాష్ డౌన్ క్యారీ ఆన్ అనే రీతిలో మారిపోయింది. అక్కడ రోగులకు ఎటువంటి వైద్యం అందాలన్నా ప్రతిదానికి ఒక రేటు ఉంటుందని ఆసుపత్రికి వచ్చిన వారు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. అక్కడ సిబ్బంది ఒక్కొక్క ఆపరేషన్‌కి ఒక్కొక్క ఫిక్స్ రేట్ ఇవ్వాల్సిందేనని పట్టుబడుతున్నారని రోగులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో ఎన్నోసార్లు వివాదంలో ఉన్న అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రి త్రాగే నీరు దగ్గర నుంచి తిరిగే ఫ్యాన్ వరకు అంతా డబ్బుమయం అని రోగులు అంటున్నారు. అక్కడ ఉన్న ఆశా వర్కర్లపై పలుమార్లు ఉన్నతాధికారులకి ఎన్నో ఫిర్యాదులు అందినప్పటికీ, ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో వాళ్ల ఆటలు సాగుతున్నాయని రోగులు చెప్పుకుంటున్నారు. ఉన్నతాధికారులు సహకారంతోనే ఈ తంతు జరుగుతుందని రోగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పందించి అవినీతి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతావాసులు కోరుతున్నారు.

సరుకు రవాణాలో విశాఖ పోర్టు సరికొత్త రికార్డు

పోర్టు చరిత్రలోనే అత్యధికంగా 80.05 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రభుత్వ రంగ సంస్థల్లో అగ్రగామిగా ఉన్న విశాఖ పోర్టు అభివృద్ధికి ఉద్యోగులు కార్మికులు శ్రమ ఫలితంగా రికార్డులు సృష్టి స్తుంది. ఎగుమతి దిగుమ తుల్లో విశాఖ పోర్టు దూసు కుపోతుంది. విశాఖపట్నం పోర్టు యొక్క సమర్థవం తమైన నాయకత్వంలో విశాఖపట్నం పోర్టు అథారిటీ సరుకు రవాణాలో నూతన రికార్డును నెలకొల్పి చరిత్రను తిరగరాసింది. అర్థిక సంవత్సరం ముగింపునకు మరో నాలుగు రోజులు మిగిలి ఉండగానే పోర్టు చరిత్రలోనే మొదటి సారి 80 (27-03-2024 నాటికి 80.05 ఎంఎంటిపిఎ) మిలియన్ మెట్రిక్ టన్నుల రికార్డును అధిగమించింది. పోర్టు ఈ ఘనతను సాధించడం పట్లో చైర్ పర్సన్ డాక్టర్ అంగముత్తు సంతోషం వ్యక్తం చేశారు. పోర్టు నూతన రికార్డును సృష్టించడంలో కీలకంగా వ్యవహరించిన ట్రాఫిక్ మేనేజ్ మరియు అతని బృందాన్ని చైర్ పర్సన్ ప్రశంసించారు. పోర్టు ఉద్యోగులు మరింత శ్రమించడం ద్వారా నూతన రికార్డులను అధిగమించవచ్చునని ఆయన ఆకాంక్షించారు. అత్యధికంగా సరుకు రవాణా చేయడంలో పలు రకాలైన సరుకు రవాణాలో కూడా పెరుగుదల కనిపించింది. ఈ ఏడాది క్రూడ్ ఆయిల్ రవాణాలో 27 శాతం, ఇనుప ఖనిజం 12 శాతం, ఎరువులు 6 శాతం పెరుగుదలను నమోదు చేశాయి. 43 భీమ్ కలిగిన బేబీ కేప్ నౌకలు గత ఏడాదితో పోల్చుకుంటే అధి కంగా ఇన్నర్ హార్బర్‌లో కార్యకలాపాలు నిర్వహించారు. పోర్టులోకి వచ్చిన నౌకలలో సైతం 35 శాతం పెరుగుదల నమోదైంది. విశాఖ కంటైనర్ టెర్మినల్ సైతం 28 శాతం అధికంగా 6.65 లక్షల టిఈయులను హ్యాండిల్ చేసింది. ముఖ్యమైన పనితీరు సూచీలలో మెరుగుదల నమోదైంది. ప్రి బెర్తింగ్ డిటెన్షన్‌లో 68 శాతం, టర్న్ అరౌండ్ టైం, అవుట్ పుట్ ఫర్ షిప్ బెర్త్ డేలో 10 శాతం ఐడల్ టైం బెర్తింగ్‌లో 8 శాతం మెరుగుదల ను నమోదు చేసింది. 2023 మే, జూన్, అక్టోబర్, జనవరి 2024లో నెలలో అత్యధిక సరుకు రవాణా రికార్డులను నమోదు చేసింది. 2024 జనవరి 19న ఒక్కరోజులో 4,03,978 మిలియన్ టన్నుల సరుకును రవాణా చేసి, 2023 జూన్ 17 చేసిన 4,01,875 మిలియన్ టన్నుల రికార్డును తిరగరాసి ఒక్క రోజులో అత్యధిక సరుకు రవాణా రికార్డును తిరగరాసింది. 2023లో ముంబైలో జరిగిన గ్లోబర్ మారీ టైం ఇండియా సమ్మిట్ లో 19 పరస్పర అవగాహనా ఒప్పందాలపై పోర్టు సంతకాలు చేసింది. పోర్టును ప్రపంచ స్థాయిలో నిలిపే పలు ప్రాజెక్టులు, పోర్టు నిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలు, వాణిజ్యంలో నూతన ఒరవడులను పెంపొందించుకునే అంశాలు ఈ ఎంఓయూ లలో ఉన్నాయి. రోడ్ల నిర్వహణ, పార్కుల నిర్మాణం, పచ్చదనం పెంపొందించే పలు పను లను చేపట్టడం ద్వారా పోర్టు పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించే పలు పనులను పోర్టు నిర్వహి స్తోంది. పర్యావరణ పరిరక్షణ కు కట్టుబడి ఉన్న పోర్టు పరిసరాల పరిశుభ్రతకు, కాలుష్య నివారణకు పలు కార్యక్రమాలను రూపొం దించి అమలు చేయడం ద్వారా దేశంలోని మేజర్ పోర్టులలో ప్రథమ స్థానంలో నిలించింది. కేంద్ర పోర్టులు షిప్పింగ్, జలరవాణా మంత్రిత్వ శాఖ అందించే స్వచ్ఛతా పఖ్వాడా అవార్డు 2023 గానూ విశాఖపట్నం పోర్టు మొదటి స్థానంలో నిలిచిందని, ఈ వివరాలను పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ మీడియాకు తెలియజేశారు.

నారసింహ యజ్ఞంలో కమిషనర్లు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి చెంతన పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో లోకకల్యాణార్థం చతుర్వేద హవనం పూర్వక పంచాహ్నిక పంచకుండాత్మక శ్రీ సుదర్శన నారసింహ మహా యజ్ఞంలో రెండవ రోజు రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ దంపతులు పాల్గొన్నారు. గోవిందరాజస్వామి సన్నిధిలో పారాయణలు, వేద, ఇతిహాస, పురాణాదులు విన్నపాలు కావించారు. భక్తులతో సంకల్పం చెప్పించి షోడశోపచారాలు సమర్పణ, నృసింహ అష్టోత్తర శతనామావ శితో పూజలు జరిపించారు. ప్రధానార్చకులు జి.శ్రీనివాసాచార్యులు, స్థానాచార్యులు రాజగోపాల్ పర్యవేక్షణలో ఉభయ దాతలకు కంకణ ధారణ చేశారు. రుత్వికులు చతుర్వేదాలను, క్షేత్ర మహత్యం, విష్ణు పురాణం, రామాయణం, భాగవతం, తదితరాలు పారాయణం చేస్తుండగా హోత, ఉపహోతలు సుదర్శన, నారసింహ మూర్తి మంత్రాలతో హవనాన్ని (హోమాన్ని) సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం తొలిరోజు లఘు పూర్ణాహుతి చేసి తిరిగి విన్నపాలు చెప్పి తీర్థప్రసాదాల వినియోగం జరిపారు. మహాయజ్ఞం రెండవరోజు జరిగిన లఘుపూర్ణాహుతిలో 289 మంది దంపతులు, భక్తులు, 98వ వార్డ్ కార్పొరేటర్ పివి దంపతులు, పాలకమండలి సభ్యులు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామికవాడలో వైఎస్సార్‌టీయూసీ ఆవిర్భావ వేడుకలు జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యూనియన్ విశాఖ జిల్లా అధ్యక్షులు రాయపురెడ్డి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి 60వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ పివి సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పివి సురేష్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయసాధనే లక్ష్యంగా కార్మిక, కర్షక, శ్రామికుల పక్షాన నిలిచి పోరాడేందుకు ఆవిర్భవించిన వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో స్థానిక యువతకు ఉపాధి దిశగా పనిచేస్తున్న యూనియన్ పాలకవర్గాన్ని అభినందించారు. ఇప్పటికే యూనియన్ నాయకులు కాంట్రాక్టర్లను సమన్వయపరచుకొని సుమారు 200 మంది స్థానిక యువతకు ఇక్కడి పరిశ్రమల్లో ఉపాధి కల్పించటం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లోనూ మరింతమందికి ఉపాధి కల్పన సహా, కార్మిక సమస్యలపై పోరాడుతూ పార్టీని బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని, తద్వారా రానున్న ఎన్నికలలో జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దాడి సత్యనారాయణ, అంగరామ్ ప్రసాద్, ఉద్దా భాస్కరరావు, భూపతి, రమణారెడ్డి, సుందరరావు, హనుమంతరావు, సూర్యారావు, కనకరాజు, అప్పలకొండ, రాద, వాసు, బుజ్జి, శివ, చిన్న, కైఫ్ పాల్గొన్నారు.

ఝాన్సీ, ఆనంద్‌ను గెలిపించుకుందాం

విశాలాంధ్ర - గోపాలపట్నం: విశాఖ పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆడారి ఆనంద్ కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఆడారి ఆనంద్‌కు మద్దతుగా విశాఖ పశ్చిమ నియోజక వర్గంలో ప్రచారం చేపట్టారు. విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీతో కలిసి మేయర్ ఎన్నికల ప్రచారం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో పర్యటిస్తున్న మేయర్ ఝాన్సీతో పాటు ఆనంద్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌తో కలిసి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ ఆదర్శవంత పాలనను దేశంలో పలు రాష్ట్రాలు స్ఫూర్తిగా తీసుకుంటున్నాయని కొనియాడారు. ఏక కాలంలో అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేసిన ముఖ్యమంత్రిగా జగన్ పేరొందారన్నారు. ఆనంద్ కూడా స్వతహాగా మంచి వ్యక్తి అని, విద్యావేత్త అని, సాయం చేయడంలోనూ ముందుంటారని మేయర్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేద్దామని, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యేగా ఆనంద్‌ను గెలిపించి జగన్ కు బహుమతిగా ఇద్దామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

ఏయూను సందర్శించిన యూజీసీ డిప్యూటీ సెక్రటరీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని యూజీసీ డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ ఎం.గోపీచంద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపీచంద్‌ను ఏయూ తరపున సత్కరించి, జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు, ఇంజనీరింగ్ కళాశాల ఓఎస్డి లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆడారి మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 58వ వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కి మద్దతుగా ఇంటింటా ప్రచారం చేసి మద్దతు తెలపాలని వారి సోదరి ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్ల రమా కుమారి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బూత్ 75 నెంబర్లో గల శ్రీరామనగర్, కుంచాలమ్మ, కాలనీ శాంతినగర్ గ్రామాల్లో విస్తృతంగా గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం సాగిస్తూ ప్రతి ఇంటిని సందర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ గులివిందల లావణ్య, వార్డు అధ్యక్షులు దాట్ల శ్రీనివాస రాజు, సీనియర్ నాయకులు గులివెందుల కృష్ణారావు, జి.సత్యనారాయణ రెడ్డి, జి.చిన సత్యనారాయణ రెడ్డి, చెరుకూరి ముకుందరావు, పిలక వెంకట రమణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చుక్కా వరలక్ష్మీ, తోనంగి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయండి: ముత్తంశెట్టి

విశాలాంధ్ర - ఆనందపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలందరికీ కుల మత వర్గబేదం లేకుండా అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి ఓటేయాలని భీమిలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గురువారం 11వ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా తర్లువాడ, పాలవలస గ్రామ పంచాయతీలో విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీతో కలసి ఎన్నికల ప్రచారంలో అవంతి పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, ఎంపీపీ డాక్టర్ శారద ప్రియాంక, జెడ్పీటీసీ కోరాడ వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, సర్పంచులు బిఆర్‌బి నాయుడు, నాగోతు నరసింహులు అచ్చిఅమ్మ, మణి శంకర్ నాయుడు, పాలవలస ఎంపీటీసీ రౌతు శ్యామల వెంకట్రావు, ఇల్లాపు వెంకట జగన్, నాగోతు శ్రీను, నాగోతి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘన: వాలంటీర్లు సస్పెండ్

విశాలాంధ్ర - పద్మనాభం: ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తూ కొంతమంది వాలంటీర్లు ప్రచార కార్యక్రమాల్లో తిరుగుతూ సస్పెన్షన్‌కు గురవుతున్నారు. మండలంలోని గందవరం పంచాయతీలో పనిచేస్తున్న ఏడుగురు వాలంటీర్లను సస్పెండ్ చేస్తూ ఎంపీడీవో బి.శైలజ గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు భీమిలి ఆర్డీఓ భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు చేసినట్లు తెలిపారు. ఈనెల 26వ స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.శ్రీనివాసరావు ఇంటింటా ఎన్నికల ప్రచారంలో భాగంగా గందవరం గ్రామానికి చెందిన. పల్లి ముత్యాలు, గంగం శేఖర్, చెప్పాడా లక్ష్మి, కొత్తపల్లి రమాకుమారి, కొత్తపల్లి అప్పలరాజు, తాండ్రంగి జగదీష్, పల్లి ముత్యాలనాయుడులు వాలంటీర్లుగా పని చేస్తూ ఎన్నికల నియమావళి ఉల్లంఘించినందుకు వీరిపై చర్యలు తీసుకున్నట్లు ఆమె ఉత్తర్వులలో పేర్కొన్నారు.

భద్రత మనిషి జీవితంలో ఒక భాగం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: భద్రత మనిషి జీవితంలో ఒక భాగం అని జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆంధ్రప్రదేశ్ జె.శివశంకర్ రెడ్డి అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ సేఫ్టీ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో స్టీల్ సేఫ్టీ డేని ట్రైనింగ్ సెంటర్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం కోసం మానవ జీవితానికి ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండటానికి ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండడానికి భద్రతా నియమాలను పాటించాలని వారు అన్నారు. ఒక మంచి జీవితం నష్టం పోతే పరిశ్రమతో పాటు వారి కుటుంబానికి జరిగే నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని తెలిపారు. చీఫ్ జనరల్ మేనేజర్ (వర్క్స్) ఏకే సోక్తి మాట్లాడుతూ పరిశ్రమతో పాటు వచ్చి వెళ్ళేటప్పుడు భద్రత పాటించి వారి యొక్క సర్వీస్‌ని పూర్తి చేయాలని కోరారు. జనరల్ మేనేజర్ సేఫ్టీ రాంప్రసాద్ మాట్లాడుతూ వ్యక్తిగత భద్రతకు ప్రతి మనిషి, ఉద్యోగి శ్రద్ధ వహించాలని తద్వారా ప్రమాదాల నివారించుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉక్కు ఉన్నాతాధికారులు, గుర్తింపు సంఘం అధ్యక్షులు కె.ఎస్.ఎన్ రావు, సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి, ఐఎన్‌టియుసి అధ్యక్షులు నీరుకొండ రామ చంద్రరావు పాల్గొన్నారు.

ఉక్కు ఉద్యోగి అప్పారావు సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: స్టీలు ప్లాంట్ ప్రారంభోత్సవం నుండి నేటి వరకు స్టీలు ప్లాంట్ వివిధ విభాగల్లో తన సేవలు అందించి హెచ్ఆర్ సీనియర్ మేనేజర్‌గా ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేయనున్న పాలేశెట్టి సూర్య అప్పారావు సేవలు ప్రశంసనీయమని ఉక్కు హెచ్ఆర్ ఉన్నతాధికారులు కె.సంజీవ రావు, ఎస్‌కె కర్, ఎన్ సూర్యనారాయణ, బి.జోగారావులు అన్నారు. గురువారం ఈడి కార్యాలయంలో కార్మిక నాయకులు యేల్లేటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు అధికారులు, కార్మిక నాయకులు పాలేశెట్టి సూర్య అప్పారావును ఘనంగా సత్కరించారు. స్టీలుప్లాంట్ నిర్వాసితుడిగా కణితి గ్రామం నుండి సుదూర ప్రాంతాల్లో ఉన్నత విద్యను అభ్యసించి విశాఖపట్నం స్టీలుప్లాంట్‌లో సీనియర్ మేనేజర్‌గా ఎదిగిన సూర్య అప్పా రావు సేవలను పలువురు కొనియాడారు.

వైభవంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి పండగ

విశాలాంధ్ర - పెందుర్తి: వేపగుంట పరిసర ప్రాంతాల ఆరాధ్య దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి పండుగ గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అలాగే సబ్బవరం మండలం అంతకాపల్లి పరిసర ఏడు గ్రామాల ప్రజల ఇలవేల్పు శ్రీ ముత్యాలమ్మ తల్లి పండగ గురువారం కన్నుల పండుగగా జరిగింది. బుధవారం రాత్రి తొలేళ్లు నిర్వహించగా నగరంతో పాటు సుదూర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు అక్కడికి చేరుకుని చిచ్చుబుడ్లు, కొమ్ములు కాల్చి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే గురువారం మధ్యాహ్నం పండగ భక్తి ప్రపత్తులతో సాగింది. పలువురు రాజకీయ నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ టీములు మరింత చురుగ్గా పనిచేయాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సాధారణ ఎన్నికల కోసం జిల్లాలో నియమించిన వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీములు మరింత చురుకుగా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, పోలీస్ కమిషనర్ డా.ఎ.రవిశంకర్ రిటర్నింగ్ అధికారులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల నోడల్ అధికారులను ఆదేశించారు. సీజర్స్ చేయడంలో రాష్ట్రస్థాయిలో మన జిల్లా ముందు వరుసలో ఉండే విధంగా అధికారులు కృషి చేయాలని ఆకాంక్షించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎలక్షన్ సీజర్స్ మేనేజ్ మెంట్ సిస్టమ్ (ఈ.ఎస్.ఎం.ఎస్) పురోగతిపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ.ఎస్.ఎం.ఎస్ ద్వారా కేసులు నమోదు చేయడంలో మరింత పురోగతి కనిపించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ నుంచి ఇప్పటివరకు రూ.53.49 లక్షలు మాత్రమే సీజర్స్ ద్వారా నగదు పట్టుబడిందన్నారు. ఇందులో కొన్ని శాఖల నుండి ఎటువంటి కేసులు నమోదుకాలేదని, ఈ విషయంలో ఆయా నోడల్ అధికారులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ బృందాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఎయిర్ పోర్ట్ అథారిటీ, పోర్టు ట్రస్ట్, ఆదాయపు పన్ను, కస్టమ్స్, రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్, స్టేట్ జి.ఎస్.టి శాఖల అధికారులు సీజర్స్‌పై నిఘాను మరింత పటిష్టం చేయాలన్నారు. అనుమానస్పదంగా ఉన్న ఏ ఒక్కదానిని విడిచిపెట్టవద్దని, సరైనా ఆదారాలు లేనిఎడల కేసు నమోదుచేయాలని ఆదేశించారు. ఇకపై ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు, పోలీసు అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే ఎం.సి.సి టీముల ద్వారా అన్ని ప్రాంతాల్లో నిఘా ఉంచామని, వీటితో పాటు ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, వి.ఎస్.టి, వి.వి.టిలు క్షేత్రస్థాయిలో పనిచేస్తాయన్నారు. పోలింగ్ స్టేషన్లు ఉన్న లొకేషన్లతో పాటు సమస్యాత్మక, సమస్యాత్మక లేని పోలింగ్ స్టేషన్లను ఆయా అధికారులు ముందుగానే పరిశీలించుకోవాలని తెలిపారు. మరో మూడు వారాల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుందని, ఆ రోజు నుంచి ఎం.సి.సి టీములు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ మరింత చురుకుగా పనిచేయాలని పేర్కొన్నారు. రాజకీయ పక్షాల సమావేశాలు, ర్యాలీల కోసం సువిధా యాప్ నందు దరఖాస్తు చేసుకున్న 48 గం.ల్లోగా అనుమతులు మంజూరు చేయాల్సి ఉన్నప్పటికీ 24 గం.ల్లోనే అనుమతిని మంజూరు చేసేలా రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికపుడు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, ఎట్టిపరిస్థితిల్లో పెండింగ్ ఉంచరాదని స్పష్టం చేశారు. పోలింగ్ విధులను నిర్వహిస్తూ ఓటు వేయలేని వారికోసం పోస్టల్ బ్యాలెట్ ఉందని, వాటికోసం ప్రతి శాఖలో ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందన్నారు. ఆయా నోడల్ అధికారులు కోరిన విధంగా ఫారం-12 లేదా ఫారం-12డిలను సరఫరా చేస్తామని, తద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో ఎం.సి.సి జిల్లా నోడల్ అధికారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రిటర్నింగ్ అధికారులు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల నోడల్ అధికారులు, ఎస్ఈబి, పోలీస్, అటవీ, ఎక్సైజ్, పోస్టల్, ఆదాయపు పన్ను, ఎయిర్ పోర్ట్, సిఆర్పిఎఫ్, జీఎస్టి, రెవిన్యూ ఇంటిలిజెన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళను కాపాడిన జీవీఎంసీ లైఫ్ గార్డులు

విశాలాంధ్ర - మల్కాపురం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో జోన్-6 యారాడ సముద్ర ప్రాంతంలో మహిళ ఆత్మహత్యా యత్నాన్ని జివిఎంసి లైఫ్‌గార్డులు గురువారం అడ్డుకుని ప్రాణాలను కాపాడారని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ పత్రికాప్రకటన ద్వారా తెలిపారు. శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన తేజు (24) కుటుంబ సమస్యల కారణంగా గురువారం ఉదయం యారాడ బీచ్ ప్రాంతములో ఆత్మహత్యకు ప్రయత్నించగా జివిఎంసి లైఫ్‌గార్డులు కె.లోవరాజు, కె.వెంకటేష్, సి.హెచ్.శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకొని ప్రాణాలు కాపాడి, ఆమెకు కౌన్సెలింగ్ చేసి సంబంధిత పోలీసులకు అప్పగించారని కమీషనర్ తెలిపారు. విశాఖపట్నం బీచ్‌లలో ప్రమాదవశాత్తు సముద్రంలోకి ప్రవేశించి ప్రమాదాలను ఎదుర్కొనే పర్యాటకులు, యాత్రికులను జివిఎంసి లైఫ్‌గార్డులు నిరంతరం పర్యవేక్షించడమే కాకుండా ఒంటరిగా బీచ్‌లకు వెళ్లే వారిపై ప్రత్యేక నిఘా తో సముద్రంలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడుతున్నారని కమిషనర్ పేర్కొనారు.

ప్రమాదాలు, ఆత్మహత్యా ప్రయత్నాలను నివారించి బాధ్యతాయుతంగా బీచ్ అందాలను ఆస్వాదించాలని ప్రజలను కోరారు.

ప్రజలకు నేనెప్పుడూ సేవకుడనే..

- ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఓటర్లు ఉన్నత స్థానం కల్పించినా ప్రజలకెప్పుడూ నేను సేవకుడిగానే ఉంటానని దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 35వ వార్డులో గురువారం సార్వత్రిక ఎన్నికల ప్రచార యాత్ర కొనసాగింది. ప్రసాద్ గార్డెన్ నుంచి ప్రారంభమైన వాసుపల్లి ప్రచార యాత్రలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలమాలలు వేసి హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎంత ఆప్యాయత చూపిస్తున్న దక్షిణ నియోజకవర్గ ప్రజలకు నేనెప్పుడూ సేవకుడి గానే ఉంటానని వెల్లడించారు.

వైసీపీ ప్రభుత్వంలో పేదలకు విద్యా వైద్యం కార్పొరేటర్ స్థాయిలో దొరుకుతుందన్నారు. టిడిపి ప్రభుత్వంలో బీసీలకు, ఎస్సీలకు మైనార్టీలకు అట్టడుగు ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని గుర్తు చేశారు.

జగనన్న ప్రభుత్వంలో ఎస్సీ, బీసీ, మైనార్టీ మహిళలకు పెద్దపేట వేస్తూ పేద ప్రజల ముంగిటకు రెండు లక్షల 50 వేల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఇండిపెండెంట్ అభ్యర్థి గుంటూరు

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగుతున్న కాపు సంఘం జిల్లా నాయకుడు, విశాఖ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటూరు వెంకట నరసింహారావు గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. సీతమ్మధారలో గల తన ఇష్ట దైవం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన వెంకట నరసింహారావు సమీపంలోని విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే శ్రీకృష్ణదేవరాయలు, పొట్టి శ్రీరాములు, గురజాడ అప్పారావు, గౌతు లచ్చన్న, ద్రోణం రాజు సత్యనారాయణ, గుడివాడ గురునాథరావు, ఎస్ ఆర్ ఏ ఎస్ అప్పలనాయుడు తదితర గొప్ప సంఘసంస్కర్తల విగ్రహాలను దర్శించుకుని నివాళులర్పించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సమాజానికి ఎన్నో రకాలుగా సేవలు అందించిన త్యాగమూర్తుల స్ఫూర్తితో ఎన్నికల బరిలో దిగుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అటు కాపు సామాజిక వర్గీయులు, ఇటు బీసీలు తనకు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గం నుండి విజయం సాధిస్తానని

ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి పట్ల ఆకాంక్ష గల వారందరూ తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు.

డా బూసి వెంకటస్వామికి ఉగాది పురస్కారం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: మద్రాస్ విశ్వవిద్యాలయ తెలుగు విభాగం ప్రతి సంవత్సరం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉగాదికి ఇచ్చే ఉగాది పురస్కారాన్ని ఈ సంవత్సరం ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో అసోషియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డా బూసి వెంకటస్వామి కి ఇస్తున్నట్లు మద్రాస్ విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధిపతి ఆచార్య విస్తాలి శంకరరావు తెలియజేసారు. తెలుగు సాహిత్యం,తెలుగు భాష కోసం కృషిచేసే ప్రముఖులకు ప్రతి సంవత్సరం ఇవ్వటం జరుగుతుందని సంవత్సరం డా బూసి వెంకటస్వామికి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఉగాది పురస్కారాన్ని ఏప్రియల్ 5 వ తేదీన మద్రాస్ విశ్వవిద్యాలయ మెరీనా క్యాంపస్ లో జరిగే ఉగాది వేడుకలలో సినీగేయరచయిత భువనచంద్ర చేతులమీదగా ఇస్తున్నట్లు తెల్పారు. డా బూసి వెంకటస్వామి ఇప్పటికే గురజాడ పురస్కారం,దాశరథి స్మారక పురస్కారం,గుర్రం జాషువా పురస్కారాలతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు, గురుబ్రహ్మ, ఆచార్య దేవోభవ, మిశ్రమంజరిఅవార్డులు పొందియున్నారు. అనేక అంతర్జాతీయ, జాతీయ సదస్సులు నిర్వహించారు. పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో దాదాపు 125 పరిశోధనా పత్రాలు ప్రచురించబడ్డాయి. 150 జాతీయ,అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని పత్ర సమర్పణ చేసారు. తనకు ఈ ఉగాది పురస్కారాన్ని మద్రాస్ విశ్వవిద్యాలయం ప్రకటించటం చాలా ఆనందంగా ఉందని డా బూసి వెంకటస్వామి తెలియజేసారు. డా బూసి వెంకటస్వామికి మద్రాస్ విశ్వవిద్యాలయం ఉగాది పురస్కారం ప్రకటించటం పట్ల తెలుగు ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు, తెలుగు సాహిత్యాభిమానులు అభినందనలు తెలియజేసారు.

గడప గడప ప్రచారంలో బిజీగా బెహరా

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ ఎన్నికల ప్రచారంలో భాగంగా జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆదారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు 91వ వార్డు లక్ష్మీ నగర్‌లో బెహరా గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ప్రతి ఇంటిని సందర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు 100 శాతం అమలు చేసిన నాయకుడు ఉన్నాడంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని తెలియపరుస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ కుమార్‌ను, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, గేదెల మురళీకృష్ణ, బండి దుర్గేష్, తెలుకుల రమేష్, వైట్ రాజు, ఎలుసూరి వెంకటరమణ, ఊట పల్లి గోవిందు, మరిడయ్య, ఇ.శ్రీను, గంగరాజు, వెంకట్, అనంత్, జీవి రమణ, ప్రదీప్ రాజ్, రాజు, ఆటో శంకర్, ఉమామహేశ్వరరావు, జి.శంకర్, కే.రాజు, కోటి, కే.మురళీకృష్ణ, బందారు శ్రీనివాసరావు, గొంతిన నాగరాజు, కంపర కోటేశ్వరరావు, నీలాపు శ్రీనివాస్ రెడ్డి, గొద్దు నాగరాజు, సురేష్, మనోహర్ పాల్గొన్నారు.

జేబ్ మే విక్స్‌తో సర్‌దర్ద్ ఫిక్స్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: తయారు చేసిన పుదీనా (మెంథాల్), కర్పూర్ (కర్పూరం) వంటి అధిక బలం కలిగిన ఆయుర్వేద పదార్థాలను కలిగిన ఒక అత్యుత్తమ ఉత్పత్తి సూత్రీకరణ. తలనొప్పి మీ రోజు గమనాన్ని మార్చే ప్రమాదానికి కారణం అవుతున్నప్పుడు ఊహించని క్షణాల కోసం వేగవంతమైన, సమర్థవంతమైన మరియు ప్రయా ణంలోనూ వినియోగించదగిన పరిష్కారాన్ని అందించేందుకు దీన్ని ప్రత్యేకంగా తయారు చేశారు. ప్యాకేజింగ్ అనేది ఒక కీ చైన్‌తో మొదటి రోల్‌గా ఉండటంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఇది ఎవరికైనా చాలా అవసరమైనప్పుడు తలనొప్పి సమస్యను పరిష్కరించేందుకు సౌలభ్యం మరియు పోర్టబిలిటీని అందిస్తుంది. ఈ రోల్-ఆన్ ఉత్పత్తి ఆహ్లాద కరమైన, బాగా ఇష్టపడే విక్స్ సువాసన కలిగి ఉంటుంది. ఇది ఇంటి వెలుపల ఉన్నప్పుడు కూడా ఉపయోగపడుతుంది. విక్స్ తన తాజా ఆఫరింగ్‌ను చమత్కారమైన 'జేబ్ మే విక్స్‌తో సర్‌దర్ద్ ఫిక్స్' (జేబులో విక్స్ ఉంటే, తలనొప్పి ఫిక్స్)తో కొత్త టెలివిజన్ కమర్షియల్‌ను విడుదల చేసింది. ఇది రాకూడని సమయంలో తలనొప్పి ఎలా వస్తుందో చూపిస్తుంది. అయితే మీరు న్యూ విక్స్ రోల్-ఆన్‌తో వేగవంతమైన పరిష్కారాన్ని పొందవచ్చో చూపిస్తుంది.

33వ వార్డులో వంశీకృష్ణ ప్రచారం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖ దక్షిణ నియోజకవర్గ తెలుగు దేశం, జనసేన, బీజేపీ, ఉమ్మడి అభ్యర్థి వంశీ కృష్ణ శ్రీనివాస్ విశాఖ దక్షిణం 33వ వార్డ్ నీలమ్మవేపచెట్టు నుండి ఎన్నికల ప్రచారం ప్రాంభించారు. వార్డులో అల్లిపురం వెంకటేశ్వరమెట్ట, నీలమ్మవేపచెట్టు ఏరియాలలో గడపగడపకి ప్రచారం చేసారు. అడుగుడుగునా హారతులు పట్టారు. ఆ వార్డులో ప్రజలు వంశీకృష్ణను అఖండమైన మెజారిటీతో గెలిపిస్తామన్నారు.

ప్రచారంలో 32వ వార్డు జనసేన కార్పొరేటర్ బీసెట్టి వసంత లక్ష్మి, సౌత్ కన్వీనర్ శివప్రసాద్ రెడ్డి, 33వ వార్డు అధ్యక్షులు ఆకుల రాజు, 33వ వార్డు టీడీపీ అధ్యక్షులు సూర్యనారాయణ, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి విల్లూరి తిరుమలదేవి, టీడీపీ, జనసేన, బీజేపీ వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఉత్తర వైసీపీ పార్టీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం బాలయ్య శాస్త్రి లేఔట్ వద్ద గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి సర్వ మతాల ప్రార్థనల నడుమ పార్టీ కార్యాలయాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా పార్టీ కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం లో పాల్గొన్న ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో పాటుగా కార్యకర్తలు స్థానిక ప్రజలు తరలి రావడం అభినందనీయమన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు ఓటమిని ఏర్పాటు చేసి గెలిచిన అనంతరం ప్రజల కష్టాలను విస్మరించారని అన్నారు. దింతో 2019 ఎన్నికల్లో టిడిపికి రాష్ట్ర ప్రజలకు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. అనంతరం అధికార పీఠాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమానికి నవరత్నాలను చల్లుతూ పేద మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. ప్రతి చిన్నారికి విద్య అర్హత కలిగి ఉండాలని లక్ష్యంతో విద్య వ్యవస్థలో మార్పులను తీసుకొచ్చి సంచలనమాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటూ విద్యా వ్యవస్థను ప్రజలకు చేరువ చేశారని అన్నారు. విద్యా ఉపాధి ఆరోగ్యం పెద్ద వేస్తూ సుపరిపాలన అందించారని గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో గెలిచిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేటి వరకు నియోజ కవర్గంలో కనిపించలేదని అటువంటి పరిస్థితుల్లో ఓటమిని అధిగమించి ప్రజల కష్టాలను తెలుసుకుంటూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారికి అండగా ఉన్న కేకే రాజుని ప్రజలు పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు కార్యకర్తలు ప్రజలను సమన్వయ పరుస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎంపి అభ్యర్థిని బొత్స ఝాన్సీ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వైసీపీ జిల్లా అధ్యక్షులు కోల గురువులు, ఉమ్మడి విశాఖ జిల్లాడిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ మంత్రి పసుపులేటు బాలరాజు, మాజీ ఎమ్మెల్యే లు రహ్మాన్, తైనాల విజయ్ కుమార్, చింతలపూడి వేంకటరామయ్య, ఉత్తర నియోజక వర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకట్రావు, బాణాల శ్రీనివాసరావు, పేడాడ రమణి కుమారి మారిటైమ్ ఛైర్మన్ కాయల వెంకట రెడ్డి , రవి రాజు, డాక్టర్ జహీర్ అహ్మద్, మైనారిటీ నేత ఫారుఖి, కాశీ విశ్వనాథ్, అనూష పట్నాయక్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఉక్కు ఉద్యోగల నూతన వేతనాలపై ఆందోళన తీవ్రతరం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ఉక్కు ఉద్యోగల నూతన వేతనాలపై ఆందోళన తీవ్రతరం చేస్తామని స్టీల్ సిఐటీయు ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి అన్నారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని స్టీల్ ప్లాంట్ ఎల్ ఎం.ఎం ఎం పార్కులో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ పూర్తిస్థాయి ఉత్పత్తి తీయ కుండా ప్లాంట్‌ను ఆర్థికంగా దెబ్బతీస్తోందని తెలిపారు. అదేవిధంగా జిందాల్ వస్తే ఉత్పత్తి పెరుగుతుందని ఉత్పత్తి ఖర్చు తగ్గుతుందని లాభాలు వస్తాయని, నూతన వేతనాలు చెల్లిస్తామని చెప్పిన యాజమాన్యం ప్రస్తుతం కార్మికులకు ఇస్తున్న వేతనాలు కూడా చెల్లించలేమని చెప్పడం అత్యంత దుర్మార్గం పేర్కొన్నారు. దీన్ని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూని యన్ సిఐటీయు తీవ్రంగా పరిగణిస్తోందని చెప్పారు. ఉద్యోగులకు వేతనాలు సకాలంలో చెల్లించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. స్టీల్ ప్లాంట్‌కి వస్తున్న ముడి సరుకుతో వచ్చే ఉత్పత్తిని కార్మికులు పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేస్తున్నారని, దీనికి ప్రత్యక్ష ఉదాహరణే డబ్ల్యూ ఆర్ ఎం-2కి యాజమాన్య ప్రశంసలే ప్రత్యక్ష నిదర్శనమని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటి వరకు ఉన్నత యాజమాన్యం చెబుతున్న విధంగా సంపద సమకూరితే కార్మికులకు

నూతన వేతనాలు అమలు చేస్తామని చేసిన వాగ్దానాలు పచ్చి అబద్దాలుగా కార్మికులు భావిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పి శ్రీనివాసరాజు, అధ్యక్షులు వైటీ దాస్ స్టీల్ సిఐటీయు నాయకులు బి అప్పారావు, పుల్లారావు, నీలకంఠం, కృష్ణమూర్తి, సత్యనారాయణ, మొహిద్దిన్, రమేష్, రమణ, కె ఆర్ కె రాజు, వి.ప్రసాద్, శ్రీనివాస్, విడివి పూర్ణచంద్రరావు, అరుణ్ పాల్గొన్నారు.

ఏయూలో రూ.100 కోట్ల డంపింగ్ స్కాం

కన్నెత్తి చూడని మైనింగ్ శాఖ అధికారులు
జనసేన నేత మూర్తి యాదవ్ ఆరోపణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగరం నడిబొడ్డున ఉన్న ఆంధ్ర విశ్వవిద్యాలయం చివరికి డంపింగ్ యార్డ్‌గా మారిపోయిందని, నగరంలో ఎవరు ఎక్కడ భవన నిర్మాణం కోసం తవ్వకాలు జరిపినా అక్కడ వచ్చిన మట్టి, రాళ్ళను పైసా ఖర్చు లేకుండా విశ్వవిద్యాలయంలో డంపింగ్ చేసేయవచ్చునని, వైఎస్సార్ కాంగ్రెస్ కు తొత్తులుగా మారిన విశ్వవిద్యాలయం వీసీ ప్రసాద్ రెడ్డి, రిజిస్ట్రార్ స్టీఫెన్‌ల అవినీతి కారణంగా విశాఖలోని భవన నిర్మాణదారులకు కోట్ల రూపాయల లబ్ది జరుగుతుందని, ఆరు నెలలుగా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ గ్రౌండ్స్ చుట్టూ ప్రతీరోజూ వందలాది లారీలు క్వారీ చేసిన మట్టి రాళ్ళను డంపు చేస్తున్నాయని జనసేన 22 వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. గురువారం ఉదయం పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిపురంలోని సిబీసీఎంసీ క్రైస్తవ సంస్థ ఆస్తుల్ని చేజిక్కించుకున్న ఎంవీవీ సత్యనారాయణ బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టేందుకు అక్కడ వున్న చిన్న పాటి కొండ ను తొలగించారని, 50 అడుగుల కిందకు తవ్వకాలు చేపట్టి మట్టి రాళ్ళను తొలగించారని, ఆ ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉందన్నారు. అక్కడ వ్యర్థాలు అన్నింటిని యదేచ్ఛగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పడేస్తున్నారని, నిబంధనలు మేరకు నగర శివారు ప్రాంతంలో ప్రభుత్వ అనుమతితో వీటిని డంపు చేయాలని, ఎందుకు ప్రభుత్వానికి ఫీజు లతో పాటు రవాణా ఛార్జీలుగా పదికోట్లు రూపాయల్లో ఖర్చు అవుతుందన్నారు. అయితే విచిత్రంగా విద్యాలయం పెద్దలు పైసా ఖర్చు లేకుండా విశ్వ విద్యాలయంలో పడేసేందుకు అవకాశం కల్పించారన్నారు. దీంతో పాటు ఎంవీపీ కాలనీ రైతు బజార్ పక్కన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి బినామీలుగా చెందిన కర్లాన్ రియల్ టర్స్ చేపట్టిన భవన నిర్మాణాలు డంపింగ్ కూడా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరుగుతుందని, సిరిపురం జంక్షన్లో వుడా భవనం వెనుక జరుపుతున్న తవ్వకాల మట్టిని కూడా విశ్వవిద్యాలయంలోనే వేస్తున్నారని, ఇలా చేసే పనికి మైనింగ్ శాఖకు సీనరేజీ చెల్లించాలన్నారు. నగరంలోని బడా బిల్డర్లకు ఏయూ వీసీ ప్రసాద్ రెడ్డి విశ్వవిద్యాలయాన్ని డంపింగ్ యార్డ్ గా మార్చి వందల కోట్ల లబ్ధి చేకూర్చి పెట్టారని ఆరోపించారు. ప్రభుత్వం నుంచి విశ్వవిద్యాలయ పాలక మండలి నుంచి, వర్క్ పర్మిట్లు అంచనాలు అనుమతులు లేకుండా యదేచ్ఛగా ఈ డంపింగ్ వ్యవహారం సాగిపోతుందన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు అయిన మోతుకపల్లి భరత్ (ఎంపీ అభ్యర్థి), గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులుగా పోటీలో ఉన్న పల్లా శ్రీనివాసరావు గెలుపు కోసం తీసుకోవలసిన కార్యక్రమాలపై 75వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో మిత్రపక్ష పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అన్ని పార్టీల నాయకులు ముఖ్య కార్యకర్తలతో రానున్న రెండు మూడు రోజులలో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ మన అభ్యర్థుల గెలుపు బాధ్యతలు అప్పగించాలని రానున్న 45 రోజులు అలుపు లేకుండా ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నుండి విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, 75వ వార్డు అధ్యక్షులు నమ్మి అప్పారావు, ఓబిసి నాయకులు శ్రీమునిరి శ్రీనివాస రావు, ములకలపల్లి పెంటయ్య , ముద్దుర్తి సాంబ శివ రావు బీజేపీ నుండి 75వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు కిలాన మునలయ్య, గొండేసీ గురప్ప రెడ్డి జన సేన నుండి నామాల అర్జున్,దాసరి జ్యోతిరెడ్డి పాల్గొన్నారు.

యుఏఈలోనూ నియోపే టెర్మినల్స్ ద్వారా యూపీఐ పేమెంట్లు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: యుఏఈకు వెళ్లే ఫోన్ పే యాప్ యూజర్లు ఎవరైనా ఇకపై వారు యూపీఐని ఉపయోగించి మాష్రెక్ సహాయంతో నియో పే టెర్మినల్స్‌లో పేమెంట్లు చేయవచ్చు. ఇంటర్నే షనల్ పేమెంట్స్ లిమిటెడ్‌తో బ్యాంక్ భాగస్వామ్యం కుదుర్చుకోవడం ద్వారా ఈ సహకారం సులభతరమైంది.

రితేష్ పాయ్ మాట్లాడుతూ మా భాగస్వామ్యాన్ని ప్రకటిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ప్రతి సంవత్సరం లక్షలాది మంది భారతీయ సందర్శకుల రాకపోకలతో, చాలా ప్రసిద్ధమైన గమ్యస్థానంగా మారిందన్నారు.

ఈ భాగస్వామ్యంతో అవాంతరాలు లేని లావాదేవీలకు స్వాగతం పలకడంతో పాటు, సందర్శకులకు ఇబ్బందులు లేని, మరింత ఆనందదాయకమైన వినియోగ అనుభవం లభిస్తుంది" అని చెప్పారు.